

# కేసీఆర్ హయాంలో పారిశ్రామిక ప్రగతి

**పదేండ్లలో ఎంఎస్ఎంఈల వృద్ధి 15శాతం**

**ప్రభుత్వం విడుదల చేసిన నివేదికలో వెల్లడి**

**వర్ధిల్లించిన విస్తరిలా తెలంగాణ రాష్ట్రం**

**ఎంఎస్ఎంఈ పాలసీ ఆవిష్కరణలో సీఎం రేవంత్**

› 8


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




# కాన్పు కోసం కడుపుపై తొక్కి..

**హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిలో అమానవీయం**

**డాక్టర్లు లేక నర్సుల వైద్యం**

**నొప్పుల కోసం గర్భిణి పొట్టపై తొక్కి పురుడు**

**పుట్టిన గంటలోపే కన్నుమూసిన శిశువు**

› 6


గురువారం THURSDAY 19.9.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4


సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 105 ‖ వెల (Price) రూ.6.50

విదియ

గురువారం, సూర్యోదయం: 6-05, సూర్యాస్తమయం: 6-15. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: విదియ రాత్రి 12-40 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర ఉదయం 8-03 వరకు, తదుపరి రేవతి తెల్లవారుజామున 5-15 వరకు. వర్జ్యం: సాయంత్రం 6-40 నుంచి రాత్రి 8-05 వరకు. రాహుకాలం: పగలు 1-40 నుంచి పగలు 3-11 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-08 నుంచి ఉదయం 10-56 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-59 నుంచి పగలు 3-48 వరకు. అమృతకాలం: రాత్రి 3-07 నుంచి తెల్లవారుజామున 4-32 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

## జమిలి ఎన్నికలకు క్యాబినెట్ ఓకే

కోవింద్ కమిటీ నివేదికకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం

100 రోజుల ఎడంతో రెండు దఫాల్లో ఎన్నికలు

తొలుత లోక్‌సభ, అసెంబ్లీలకు

రెండోదశలో స్థానిక సంస్థలకు

వచ్చే పార్లమెంటు సమావేశాల్లో బిల్లు పెట్టే అవకాశం

**(స్పెషల్ టాస్క్ బ్యూరో)**

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ): దేశంలో జమిలి ఎన్నికలకు (ఏకకాల ఎన్నికలకు) ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ రూపొందించిన నివేదికను ఈ మేరకు ఆమోదించింది. వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టే › 10వ పేజీలో


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| | 105 | 184 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| ₹ 72 | 127 | 210 |

Conditions Apply

Issued in the interest of consumers


# రీజినల్ రింగ్ మాస్టర్లు!

## అస్మదీయుల కోసమే ట్రిపుల్ ఆర్ అష్ట వంకరలు


- గీత మారిన దగ్గరల్లా కాంగ్రెస్ నేతలకు వందల ఎకరాలు
- ప్రభుత్వ పెద్దలకు మేలు చేసేలా అలైన్‌మెంట్‌లో మార్పులు
- రైతుల చేన్లను చీల్చుతూ పెద్దోళ్ల భూముల కోసం బాటలు
- వికారాబాద్ వైపు మరింత జరిపేలా కదులుతున్న పావులు
- అలైన్‌మెంట్ మారినచోట క్షేత్రస్థాయిలో రెడ్‌కలర్ మార్కింగ్
- 'ప్రజా ప్రయోజనం' ఉత్తదే.. బలవుతున్నది పేద రైతులే

ప్రత్యేక కథనం 2

**హైదరాబాద్ మహా నగరం చుట్టూ చేపడుతున్న రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) రంగులు మార్చుకుంటున్నది. దక్షిణభాగంలో దారి తప్పుతున్నది. గుట్టుగా రూటు మార్చుకుని, బడా నేతల భూముల దగ్గర గీత దాటుతున్నది. గతంలో 189 కిలోమీటర్లు పొడవైన రింగ్‌రోడ్డును 5 కిలోమీటర్లకు పెంచినట్టే పైకి కనపడుతున్నా.. వాస్తవానికి అది అవుట్‌లైన్! ఆ 5 కిలోమీటర్ల పరిధిలో వేల ఎకరాలు రానున్నాయి. ఒక్క గీత వందల ఊర్ల తలరాతను మార్చనున్నది. కొందరు నేతల జేబులు నింపనున్నది. మరెందరినో బజారున పడేయనున్నది. వంకరటింకరగా తిరిగిన ట్రిపుల్ ఆర్ పెద్దోళ్ల డొంకల్లోకి మళ్లింది. అధికార పార్టీ నేతలు ముందుగానే కొని పెట్టుకున్న భూముల కోసమే రోడ్డు మెలిక తిరిగింది. అస్మదీయుల కోసమే అలైన్‌మెంట్ మారింది. ఇంతకీ ఎవరా బడా నేతలు! ఎవరా రీజినల్ రింగ్ మాస్టర్లు!**

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, సెప్టెంబరు 18 (నమస్తే తెలంగాణ): రీజినల్ రింగు రోడ్డు (ట్రిపుల్ ఆర్) దక్షిణ భాగం వంకరలు తిరుగుతున్నది. చడీచప్పుడు లేకుండా తన దిశను మార్చుకుని పేదోళ్ల చేలను చీల్చుకుంటూ.. పెద్దోళ్ల భూముల వైపు కదులుతున్నది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను అష్టవంకరలు తిప్పుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా చేపట్టిన మార్పుల వెనక భారీ కుట్ర కనిపిస్తున్నది. ప్రభుత్వ పెద్దలతోపాటు కాంగ్రెస్‌కు చెందిన కొందరు నేతలకు › 3వ పేజీలో

**ఈ భూదందాకు సంబంధించిన వివరాలు మీ దగ్గర ఉంటే మాకు వాట్సాప్ చేయండి 91827 77711**




**విల్లాలు సల్లంగుండాలె.. మా భూములు మునగాల్నా?**



రీజినల్ రింగ్‌రోడ్డు రూట్ మారిస్తే నా భూమి ఎకరం వరకు రోడ్డులోనే పోతున్నది. ఊరు దగ్గరగా ఉన్నదని నా భూమిలోనే ఇల్లు కట్టుకున్న. ఇప్పుడు పొలం, ఇల్లు రెండూ పోతున్నయ్. ఊరికి ఒకవైపున కరెంట్ హైటెన్షన్ వైర్ పోతున్నది. ఇంకోసైడు ట్రిపుల్ ఆర్ కోసుకుపోతున్నది. మా బాధ ఎవరికి చెప్పుకోవాలె? ఒకవైపు మాజీ ఎంపీ భూములున్నయ్. కోట్లు విలువచేసే విల్లాలు కడుతున్నరు. వాళ్ల భూములు ఇంచుకూడా పోతలేవు. మా జాగలు రోడ్డుపాలవుతున్నయ్. విల్లాలు సల్లంగుండాలె.. పేదోళ్లు మునగాల్నా? **- వెంకటేశ్, రైతు అంతారం**

## ఫార్మా రైతులకు హైకోర్టు నోటీసులు

భూములు ఇవ్వడంలో అభ్యంతరమేమిటని ప్రశ్న › 2



**పట్టా పత్రాలతో ముట్టడి** | సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి తహసీల్ కార్యాలయాన్ని ముట్టడించి పట్టా పత్రాలతో నిరసన తెలుపుతున్న రుణమాఫీ కాని రైతులు

# నేడు చలో ప్రజాభవన్

## రుణమాఫీ కాని రైతుల పిలుపు

**మద్దతివ్వాలని కులసంఘాలకు వినతి.. సోషల్ మీడియా ద్వారా రైతులంతా ఏకం**

**ప్రభుత్వం మాట తప్పిందని ఆగ్రహం.. మాఫీ అయ్యేదాకా పోరాడుతామని హెచ్చరిక**

**రుణమాఫీ ధోకాపై మీరైనా జోక్యం చేసుకోండి.. గవర్నర్‌కు నెన్నెల రైతుల లేఖలు**

హైదరాబాద్, సెప్టెంబర్ 18(నమస్తే తెలంగాణ): రుణమాఫీ అమలుకాని రైతులు పోరుబాట పట్టారు. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలన్న డిమాండ్‌తో గురువారం చలో ప్రజాభవన్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే బ్యాంకుల ముందు, ప్రభుత్వ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్న రుణమాఫీ కాని రైతులు సోషల్‌మీడియా వేదికగా ఏకమవుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం చలో ప్రజాభవన్‌కు తరలి రావాలంటూ సోషల్‌మీడియా వేదికగా ఒక యువ రైతు ఇచ్చిన పిలుపు వైరల్‌గా మారింది. గ్రామాలు, మండలాలు, జిల్లాల వారీగా రైతులంతా ఏకమై పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తిచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీపై రైతులకు ఇచ్చిన మాట తప్పిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నెల 20న › 7వ పేజీలో

## బీసీ డిక్లరేషన్ కోసం పోరు

- నవంబర్ 10లోపు అమలు చేయకుంటే ఉద్యమిస్తాం
- రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర కులగణనను చేపట్టాలి
- స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి
- బడ్జెట్‌లో బీసీ సబ్‌ప్లాన్‌కు 30 వేల కోట్లు కేటాయించాలి
- తమిళనాడు రిజర్వేషన్లపై అధ్యయనం చేస్తాం: కేటీఆర్
- బీసీ నేతలతో తెలంగాణ భవన్‌లో సమావేశం › 2




# ఏకాదశ దినకర్మ

కరిగే కాలంలో తరగని జ్ఞాపకం నీవు.. కదిలే ఆలోచనలో చెరగని స్మృతి నీవు.. మంచి తనానికి మారుపేరుగా, అందరి హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించి అర్థాంతరంగా అనంతలోకాల్లోకి వెళ్ళిన నీ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ.. శోకతప్త హృదయాలతో..

భర్త :- డా॥ సి. లక్ష్మారెడ్డి గారు

మాజీ మంత్రివర్యులు

అత్తమ్మ : సి. లక్ష్మమ్మ


కుమారుడు - కోడలు :

సి.స్వరన్ రెడ్డి - సి.రోష్ని

కూతురు - అల్లుడు :

పి.స్ఫూర్తి - పి.సుజిత్ రెడ్డి

మనుమరాళ్లు : స్తోత్ర, స్థైర్యా



స్వర్గీయ శ్రీమతి చర్లకోల శ్వేత గారు

మరణం : 09-09-2024, జడ్చర్ల

కార్యస్థలం :- తేది: 19-09-2024 గురువారము నాడు, ఉదయం 11-30 గంటలకు ఆవంచ గ్రామం, తిమ్మాజిపేట మండలం, నాగర్‌కర్నూల్ జిల్లా నందు ఏకాదశ దినకర్మ జరుగును. బంధుమిత్రులు విచ్చేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని మనవి.